శ్రీ భ్రమరి

12 98
10,26

వేదాంతగ్రంథములు

ఉపోద్ఘాతము

చదువరులారా!

నేను కొన్ని యేండ్లక్రిందట శ్రీశైలంబునకుఁ జని శ్రీభ్రమరీమల్లికేశ్వరులఁ సేవించి "ఉద్ధతభక్తి" యన్నట్లు వారిని కృతజ్ఞతాపూర్వకంబుగ నాకుఁ దోఁచినయట్లు రచనాముఖంబునఁ బ్రస్తుతింప సంకల్పించి యారంభము చేసి యటుపిమ్మట కొంచెము దినములలోనే యీ శతకంబును వ్రాసి ముగించితిని. "మాతాపితరు"లనియుఁ "దల్లిదండ్రు"లని యెటు శాబ్దిక వ్యావహారిక రీతులఁబట్టి "ప్రథమోపస్థితి వశాదంతరంగం"బని యూహించి యీశతక విషయంబంతయు శ్రీభ్రమరి నే సంబోధించి వ్రాసినాఁడను. ఇందు శ్రీభ్రమరీశక్తిస్వరూపములును, శ్రీపర్వతక్షేత్ర దేవతాదులస్వరూప మహిమంబులును, ప్రస్తుతలోకాచారవ్యవహారంబులును వేదాంతమత సిద్ధాంతములును దోఁచినయట్లు పొందుపఱచి వ్రాసినాఁడను. వేదాంత సిద్ధాంతములందుఁ బ్రతిపాదితములన్నియు నిష్ఠంబులేయనియు నానుత్తరోత్తరము స్వమతంబనియుఁ దెలియుదురుగాక. ఎందేనిఁ బొడసూపిన నా భ్రాంతి మూలకములకు మన్నింతురుగాక. ఈపుస్తకప్రకటనంబునకై, వలయు ద్రవ్యంబిచ్చి యచ్చొత్తించిన యుదారగుణనిధులగు మ॥ రా॥ శ్రీ రుమాళ్ళ కొండయ్యశెట్టిపాత్రుల కాయురారోగ్యైశ్వర్యంబుల జగదీశ్వరుం డభివృద్ధి సేయుఁగాక.

ఇట్లు,

ముదిగొండ నాగవీరయ్యశాస్త్రి,

అష్టావధాని,

సికింద్రాబాదు, శకస్థబజారు.



శ్రీ శివాభ్యాన్నమః.

శ్రీ భ్రామరి

శా॥ శ్రీవాణీశ్వరులేని నీదుపదముల్ సేవింపఁగాఁజాలరం
చే విద్వాంసులుసెప్పఁగావినియు నెట్లైనన్ భవత్పాదపూ
జావాంఛాజనితోరువేగమున నీశానుండునన్ నీవు నిం
దేవాసంబుగనుంటి రంచెఱిఁగికాదేవచ్చితిన్ భ్రామరీ!॥
మ॥ జననంబాదిగ నాయొనర్చుభవముల్ సర్వంబుఁబోఁజిమ్మి చ
క్కనినీదివ్యకృపాకటాక్షములుసోఁకన్ గాంతువంచున్ మదీ
యనికృష్టంబగు నీజనిన్ మిగుల ధన్యంబున్ బొనర్తంచు నే
ననయంబున్ మదినమ్మివచ్చితినిసుమ్మా!యమ్మరో! భ్రామరీ!॥2
మ॥ జననీగర్భమునందు జాఠరశుచిజ్వాలావళిన్ స్రుక్కియుం
తనెటోయీజనినొంది యిందున నవిద్యాధ్వాంతగర్తంబునం
దునఁగూలంబడి యుద్ధరింపఁగలబంధున్ గాంచకేయున్న నా
ళ్ళనుబోఁబుచ్చితినీదెభారమిఁకఁగల్యాణావహా! భ్రామరీ!॥3
శా॥ ఈనాఁడెందఱో దావకీనపదపూజేచ్ఛామతిన్ నీసుతుల్
నానాదిక్కులనుండివచ్చిరి ఘనుల్ నాకన్న వారంద ఱే
నే నికృష్టంబు గనిష్ఠుఁడన్ మొదలనన్నేయాదరింపన్ దగున్
బూనన్ గాదెకనిష్ఠుపై జననియెంతో ప్రేముడిన్ భ్రామరీ!॥4

శా॥ భూమీశానులువచ్చి నిన్ను మణులన్ బూజింతు రుద్యద్ధన
స్వాముల్ వచ్చి సువర్ణ ధారలనునర్చల్ గూర్తురింకన్ గలా
ధాముల్ వచ్చికృతుల్ బొనర్తురుమహాత్మా! యేదియేనీయ లేఁ
డీమందుండనిస్వాంతమందుఁగొనకెంతే సేవమున్ భ్రామరీ!॥ 5

మ॥ కరవీరప్రసవంబు లగ్నిశిఖయున్ గల్గంగఁజింతేలయం
చురుమోదమ్మునఁదావకార్చనకునై యుత్సాహమున్ గొంటిఁగ
ర్బురపుష్పార్చనగాదె నీకరుణ చక్కన్ గల్గఁగానద్దియే
సిరియొప్పారఁదృణంబు మేరువుగ వాసిన్ గూర్ప వా భ్రామరీ!॥ 6

శా॥ హారిద్రాంచితఫాలదేశ మతిదీవ్యచ్చారుకాశ్మీరరే
ఖారమ్యంబయిశోభిలన్ నయనయుగ్మంబంజనారంజితం
బై రాజిల్లనిజంపుఁగమ్మనలనాస్యంబొక్కతీర్గుప్పమేల్
గారుణ్యంబొలికించునీ ముఖమపేక్షన్ గొల్చెదన్ భ్రామరీ!॥7

శా॥ రాజీవంబులు రాత్రులందుఁగళలన్ రాజిల్లవెందున్ బగ
ళ్ళోజన్ భాసిలవుత్పలంబులని యెంతోపూన్కియా రెంటిదా
నోజఃపూరముసార్వకాలికముగానుత్కంఠమైఁదాల్చునీ
రాజనేత్రయుగంబుఁజిత్తమున నారాధించెదన్ భ్రామరీ!॥ 8

మ॥ ప్రణయంపుంగలహంపునందునభవప్రాంచజ్జటా పుష్పపూ
జనమున్ గాంచినవెవ్వి? పూర్ణిమనిశిన్ జక్రాయుధాద్యామరుల్
ఘనమోహాభక్తి రచించుకల్పసుమనఃకాండార్చనన్ గాంచునే
వి నిరస్తాఘములట్టినీపదములన్ వేఁగొల్చెదన్ భ్రామరీ!॥ 9

శా॥ ఏదివ్యాకృతిమన్మథాస్త్రములకంటే యొక్కడో మోహమా
పాదించెన్ జటియౌమహేశ్వరునకున్ బ్రహ్మణ్యులౌ మౌనులే

దేదీప్యాకృతిఁ గాంచలేక సతముఁ ద్రేకింతు రీక్షింపఁగా
నాదీవ్యద్రుచి రాకృతిన్ మనసులో నర్చించెదన్ భ్రామరీ!॥10

మ॥ సరసీజాండములన్ రచించి యట శశ్వత్సర్గరక్షాంతముల్
నెరపంగా విధివిష్ణురుద్రచయమున్ నేర్పొప్పఁ గానిల్పి త
త్పర మై మొక్కుచుఁ కలేక మానిరచిత ధ్యానావళిన్ జాల సం
బరమున్ జెందు మనుంకు నీగని నుసంభావించెదన్ భ్రామరీ! 11

శా॥ గుండెల్ సీల్చఁగ భీతిఁ జెందరు సురల్ రక్షోవిభుల్ తెంపఁగా నీ
చండీమూర్తిని దారకప్పు మహిమన్ సన్తాపముల్ జెందఁగ నే
దండాగ్రోత్తమచేప యాజ్ఞ నృత్య బలిష్టుల్ సేనా
ధ్వాంతంబుల్ బలులి మనిగుణావనం భారాన్యమా భ్రామరీ!॥12

శా॥ ఖండీభూతశరీరులైన నిజరక్షస్సూనులన్ గాంచియు
గ్రుండై పిఱ్ఱ మహాభీషణాయుకములన్ గుప్పించు ఘోరాదియ
భండున్ జరిత రాక్షసగోత్రకరతతిన్ బంగ్మ బాధించి భే
రుండాస్త్రంబునఁ గూల్చు నిబిడము ప్రోజ్ఞించెదన్ భ్రామరీ! ॥13

మ॥ కుమతిప్రోద్ధతుఁడౌ దైత్యుఁడహంకారాఖ్యుండుగ్రతేజుండు వా
నుమహాద్బాహుబలంబునన్ త్రిభువనస్తోమంబుఁ గుంగింపఁగా
భ్రమరీకోట్యవతార మొంది యనిన్ పాపాత్మకున్ గిట్టి లో
కములన్ గాంచుట భ్రామరీప్రథనిలన్ గా సేసితే భ్రామరీ!॥14

మ॥ ఘనకాదంబవనంబునందు నమరీకంజాస్యలగ్గింపఁ గాం
చనమాణిక్యవిపంచికన్ గొనియు దంచద్రక్తిఁ దంత్రీస్వనం
బున గాత్రంబును గేలుఁ గొల్పి రసముల్ బొల్పారు రాగాళిగా
యనముల్ జేసెదు నీదుమూర్తి యె యుపాస్యంబంబరో! భ్రామరీ

శా॥ నీకావించిన రాత్రుసాహ్యతికి వాణీజాని శ్రీజానియున్
నాకేశుండునులోనుగాఁగలసుపర్వాగ్రేసరుల్ ప్రీతిమై
నేకగ్రీవముతోడనచ్చరలతో హేలాగతిన్ సల్పును
శ్రీకళ్యాణపుటుత్సవంబునకుఁ దుష్టిన్ జెందెదే భ్రామరీ! 16

మ॥ దివిజాధీశ్వరు రాణిగైశ్యమును దాఁదిద్దంగ నాళీక సం
భవు దే వేరిసుగంధచర్చ యొనరింపన్ బూడరీకాంతుదే
వి వి భూషాళి నలంకరింప నమరీబింబోష్ఠులే వేళలన్
సవిధ బ[illegible] స[illegible]నాస్య[illegible]న్ సలుపసిచ్చేల్ మెచ్చెదే భ్రామరీ! 17

శా॥ కైలా[illegible]బున శూ[illegible] సా [illegible] న బ గా[illegible]పుఁ పీఠ[illegible]బునన్
శీలన్ [illegible] సిసివిధియున్ [illegible] భ్రాహ్మీ[illegible] ల్
[illegible] దా[illegible] ముచన్ మృదం[illegible] నువీ[illegible]రావ[illegible]బులన్
మెళ[illegible]బున్ బో[illegible] దాండవము[illegible]బేర్మిన్ సల్పెడే భ్రామరీ?

మ॥ [illegible]లకైలాసపు గా[illegible] స్థనవ[illegible] గారముల్ మించెని
[illegible] జె[illegible]వె [illegible] నా [illegible] మున్నం దాకినిన్ దాఁటుఁబే
ర్వ్ర[illegible]ష్ణా[illegible]సు ప్రాఁబో[illegible]ల్లన్ గిరా[illegible]ల్
[illegible]ంతురుగా[illegible] చ[illegible] విభ్రాజిల్లుటన్ భ్రామరీ! 19

మ॥ అడవిన్ గా[illegible] డగో[illegible] లేయూంమోద[illegible] చో
వడకున్ బం[illegible] మె[illegible] రుచిగా స్వాద్యంబులైతెచ్చెనో
వెడఁగుల్ బోయలో[illegible]ర్చు సేవ లెగడున్ పేడ్కల్ బొసంగించెనో
బెడఁగేమున్నవో తల్పుమోగిరిఁ దెల్పన్ గాంచెదన్
భ్రామరీ! 20

శా॥ శ్రీ[illegible]రంపు[illegible]ఫలభుక్తి దేనెయును సిద్ధుల్ దెచ్చి[illegible]త్రుగ
స్తూరీసేకము సంగృష్ణమృగముల్ చూడా[illegible]ముల్ నాగరా

ణ్ణారుల్ దెచ్చియలంకరింతు రిచటన్ నాకేమిలోటంచు మేల్
మీఱంగా వచియించెదే మొయుమ! సామీచీనమే భ్రామరీ! 21

శా॥ సౌవర్ణాచలమందుఁ గాఁపురము భాస్వత్పారిజాతప్రసూ
నావిద్ధాకృతి మండనంబు చెలులయ్యబ్జాలయాశారదా
దేవుల్ సుంతయు లేదుదక్కువిఁక నెందే నైనభక్తావళిన్
గావంగాఁ గదయిందునుంటివి జగత్కాండోదరీ! భ్రామరీ! 22

శా॥ కాశిన్ గిట్టినముక్తి యంట బదరీకాంతార కేదారకుం
డేశోదంబునుగ్రోలముక్తి యఁట కాదే యాత్మకాశ్చర్యమీ
సీశైలాద్రిమశృంగదర్శనము దానేయిచ్చుమోక్షంబిలన్
బ్రాశస్త్యంబుగనిందునీవునికి సౌభాగ్యావహా భ్రామరీ!23

మ॥ నినువామాంకమునందుఁ జేర్చి నియుఁబోణిన్ మీఱుగంగా
ధునిన్
దనమూర్ధంబుననుంచెనాథుఁడనియుద్యద్రోషయుక్తింశివుం
డఁనునీవున్ గిరిపై వసింపుచుఁగదుర్ దూరంబుఁబాతాళగం
గనుగెంటించితివమ్మ! నీకెవరుపీకన్ జోడిలన్ భ్రామరీ! 24

శా॥ బూదిన్ బూయుజడల్ ధరించుఁబునకల్ బూనున్ భుజం
గావళిన్
మోదంబొప్పఁగదాల్చుఁ బ్రేతభువి నెప్డున్ గాఁపురంబుండుమ
ర్యాదన్ దక్కదిగంబరుండగు భవుండై నన్ బ్రియంబొప్పనీ
చే, దమ్మన్ గాని దేవదేవపదవిన్ జెన్నొందెఁదా భ్రామరీ! 25

మ॥ అతిభీమంబగునీగిరిన్ గలరుగ్రవ్యాళముల్ మహాభీకరో
ద్ధతగర్జద్విపబుక్షకేసరివరాహవ్యాఘ్రముల్ బెక్కులిం

దితయుల్ భక్తులు సేర హానియని నాగ్లేటన్ ఘనున్ వీరభ
దతనూజన్మునినుంచితమ్మ! గరిమన్ రక్షింపఁగా భ్రామరీ! 26

శా॥ ఈక్షోణిన్ గలసీదుపుత్రకులలోనీ నీగిరీంద్రంబు నే
రీతిన్ జేసినయట్టిపుణ్యధనులో యేర్పాటుగాఁ గాంచి నీ
యక్షీణామృతభోగభాగ్యమునకర్హత్వంబుఁ జేకూర్పఁగా
సాక్షిన్ నిల్పితివమ్మరో! గణపతిన్ శాంతాకృతిన్ భ్రామరీ! 27

శా॥ సంత్రాసప్రదరోగభీతజనముల్ జంచత్కృపాబుద్ధిమై
సంత్రాణంబొనరింపఁ గూర్చితివహా శైవంబుఁ బంచాక్షరీ
యంత్రంబున్ నిఖిలామయాధిచయసంహారంబు నిచ్చోటశ్రీ
మంత్రాధిష్ఠితచారుమూర్తిన్ మునిరామారంజనీ! భ్రామరీ!॥ 28

శా॥ చండోద్యద్భవదీయశైలమును విశ్వాసంబునన్ జేరుస
త్కాండంబున్ మనుపన్ మదిన్ దలఁచియుక్కారుణ్యపాథోజ్వల
ద్భాండంబున్ సమకూర్చి తేనుమధురాంభఃప్రస్ఫురన్మల్లికా
కుండంబుంచను పేరితోడ భువనక్షోభాపహా! భ్రామరీ!॥ 29

శా॥ నీరుల్ బోయలు వెక్కిరింతురనియుద్రేకంబునన్ నీవిభుం
డారణ్యావనికేగి వ్యాఘ్రమునునొయ్యన్ జీరి తచ్చర్మమున్
జీరన్ గాధరియించి యొక్కమృగమున్ జేఁదాల్చుటన్ బేర్గొనన్
సారంగేశ్వరుఁడంచు నిగ్గిరిని నిచ్ఛారూపిణీ! భ్రామరీ!॥ 30

శా॥ వైరాగ్యంబున బూదిఁబూసికొని గ్రీవంబందురుద్రాక్షపుం
బేరుల్ దాల్చి దిగంబరుండయియటుల్ పేర్గొన్న నీనాథుఁడ
వ్వారిన్ జంద్రవతీతపఃప్రజనితాహ్లాదంబునన్ మల్లికా
హారంబున్ ధరియించి తత్ప్రథను జెన్నారన్ గదా భ్రామరీ!॥ 31

మ॥ విషముఁ ద్రావుమటంచు నీవిభుని ద్రావింపన్ బొనర్పం
చునిన్
విషజాతౌదినిలింపులార్తులగుచున్ వేడన్ విభున్ జీరియా
విషముం ద్రావఁగఁ జేసి వేల్పుఁగములన్ విశ్వంబులన్ గాఁచియు
విషమాతృప్రథ నేపుచేసితివి శ్రీవిశ్వేశ్వరీ! భ్రామరీ!॥ 32

శా॥ నీపాదద్వయినిష్ఠమైకనుటకున్ నేత్రంబులా చాలవీ
నీపుణ్యాద్రిని జేరవచ్చుటకు నేనిన్ జాలవీపాదముల్
నీపూతంబగుమంత్ర మేముఖః ధ్యానింపంగ లేదీ మనం
బీపాపావృతునీనరాధముఁ గృపన్ యోజింతువా భ్రామరీ!॥ 33

మ॥ వ్రతముల్ సల్పఁగ లేను పూజన మొదన్ వాంఛింపఁగా లేను క
ర్మతతిన్ జేయఁగ లేదు కాసయినధర్మంబాచరన్ లేదు హృ
ద్గతి నేనిన్ బటుభక్తిమార్గమున నేగన్ జేయగా లేదహో
వితతాత్మాఘము లెట్లుబోనడఁతువో విశ్వేశ్వరీ! భ్రామరీ!॥ 34

మ॥ చులుకంబైన భవత్పదాబ్జజల మెచ్చోఁ గ్రోలఁగా లేను శ్రీ
దళమేనిన్ ఫలమేనిఁ బుష్పమయినన్ ద్వత్పాదపద్మంబులన్
నిలుపన్ లేను భవత్పదార్చకుల నేనిన్ గొల్వఁగాఁ బూనలే
ను లలిన్ నాయఘమెట్లుబోనడఁతువో దుర్గాకృతీ భ్రామరీ!॥ 35

శా॥ సత్రాన్నంబులు బెట్టువారలు ప్రపాశాలల్ దగన్ గూర్చువా
రాత్రింబొప్పఁగ ధర్మచింతనము సేయన్ బూనువారల్ సుధీ
మిత్రుల్ సంతతశైవశాస్త్రమనుకర్మిష్ఠుల్ బుధుల్ సీదయా
పాత్రుల్ నాయెడ నెట్లుచిమ్మెదవో భవ్యంబాకృపన్ భ్రామరీ॥ 36

మ॥ ఎపుడెట్టైనియు నీపదాబ్జయుగళీహృద్ధ్యానవద్యార్చనా
విపులాసక్తిఁ గడంగనట్టి క్రియకున్ విఘ్నంబు లేకూర్తువం

బ పరీక్షఁ బొనరింప నెంచిరయొ యటేఁ భావత్క విఘ్నాళి దాఁ
టుపటిష్ఠంబగు శక్తి యేదిగోనగూడుఁ దల్లిరో భ్రామరీ॥ 37

శా॥ అంతో యింతయొ కొంత నేర్చితి నవిద్యఁ హృద్యకారుణ్యాసు
స్వాంతుల్ శాంతులు శాంతశీలురగు నాచార్యుల్ ప్రబోధింపధీ
మంతుల్ గౌరవభాజనంబుగ ననుఁ మన్నింతు రెందేని వి
క్రాంతంబై యలరారు నీకరుణ శ్రీకంఠాంగనా! భ్రామరీ॥ 38

శా॥ ఏదేశంబున కేగినఁ జనపదం బేఁ బట్టణం బేని నా
కాదేశంబున నాపుఁ దనరు నార్యగ్రామణుల్ మేదురా
మోదంబొప్పఁగ మేటి సత్కృతుల బేర్మిల్ నింతురో యంబరో
నీదాక్షిణ్యమి కాక యన్యమ భవానీ! శ్రీకరీ! భ్రామరీ॥ 39

మ! నను ప్రేమంబున నిట్లు మన్పుటకి యెన్నఁ నీకు గొప్పంచు నే
ననుకో నమ్మరొ యేలనం చుడుగఁ గానంబల్ మహిఁ సంతతిఁ
గని కారుణ్యముతోడఁ బెంచుటరయంగా వారికృత్యంబుగా
వున నట్లే తలపోయువాఁడఁ గరుణాపూర్ణోదరీ! భ్రామరీ॥ 40

శా॥ ఐనఁ దుర్బల దేహమొల్లపుషు నన్నత్యంతముఁ బీడలఁ
గానఁ జేయుచునుండుననెయ్యెడల నీ కారుణ్యమాన్నత్యముఁ
బూనఁ జాలద దేమొ కోజనని యేభోగంబు లేనేకళల్
గ నీ దేహసుఖంబు శోషదుల దూఁగఁ జాలవో భ్రామరీ॥ 41

మ॥ భయదశ్వాసమహామయంబొకఁడు జీవధ్వంసముఁ జేయ తే
కయ ధేచ్ఛఁ రసముఖ్య ధాతువుల నాఘ్రాణింపు చుఁ దుర్భరా
నియతాయాసముఁ జేయుచుండు నిఁక దీనిఁ బాపుమెల్లెనిఁ బ్ర
త్యయ మొప్పఁ దగ వేడినాఁడ భుజగేంద్రారాధితా! భ్రామరీ॥42

మ॥ ధనముల్ జాలనొసంగినన్ వసతివిస్తారంబుగాఁ గూర్చినన్
నినుభావింపఁదలంతునో తలఁతునో నిత్యాన్నపానార్థమ
న్యుని సేవింపకయుండునట్లు కరుణన్ గల్గింపుమైశ్వర్యమ
ర్ధనికాయంబును బాంధవోత్కరముదృప్తిన్ జెందఁగా భ్రామరీ!॥

శా॥ ఆయుర్భోగములన్ సుపుత్రకుల నుచ్చైశ్వర్య మౌదార్యమున్
శ్రేయంబుల్ సకలంబులాశ్రితులకున్ జేకూర్తు వంచున్ సుధీ
గేయుల్ సిద్ధులు సెప్పుచుందురది లెక్కింపంగ నిక్కంబ యారా
ధ్యేయప్రాభవవైభవాయతనసిద్ధిప్రాపిణీ! భ్రామరీ॥ 44

శా॥ ఏలోపంబులుగల్గకుండ నను నీ వెంతేని ప్రేమంబునన్
బాలింపన్ సమకట్టవెత్తియును సద్భావంబుఁ జెందంగ నా
కేలా సర్వమెఱింగి వేగముగ నీవేతెత్తువా లోటు చూ
డా లాస్యత్తరుణేందుసుందరకలా! యవ్యాకులా భ్రామరీ॥ 45

మ॥ సకలంబీవ యెఱింగియుండినను వాచాలత్వపుంబూన్కి నే
నోకకాంతన్ వచియింతుఁ బ్రస్తుతపులోకోదంతముల్ గూర్చి బూ
టకమంచెంచక నాలకింపుమ విశిష్టవ్రాతసమ్మోదినీ!
యకలంకాంచితదుగ్ధసాగరవిహారాంచన్మతీ! భ్రామరీ॥ 46

శా॥ వేగన్ రైల్ దిగి పూటకూళ్ళబసకున్ విచ్చేసి శాకంబులన్
"బాగావండితివా" యటంచడిగి సుంతన్ దారుచిన్ గాంచి ముం
జేఁగన్పైబడు కోటుపైఁదిగిచి వాసిన్ మీఱఁగా మెక్కుచున్
ద్రాఁగన్ నీళులఁగోరు బ్రాహ్మణుఁడు చిత్రంబంబరో! భ్రామరీ॥ 47

మ॥ తలపైజుట్టొకయింత లేదు మొగమందా లేద దేలాటిదేన్
దిలకం బాగమమన్నవర్ణమొక డేనిన్ రాదు టోపీలు లాఁ

గులు బూటక్కోటులు వేసినిక్కుదు రీటుల్ గుర్తింపఁగా
వచ్చుబాఁ
పలువీరంచునొకండు సెప్పినను విశ్వాసం బెటుల్ భ్రామరీ॥48

శా॥ వేదంబుల్ చదువంగరాదు మఱి యవ్వేదోక్తకర్మాళి మ
ర్యాదన్ గాంచియొనర్పరాదు మతులంచాచారమం చెంచఁగా
రాదే దైవతమూర్తినిన్ గొలువఁగా రాదంచు వాదించుదు
ర్ధుర్దాంతులు బోద్ధలైరికనరాదే తల్లిగో! భ్రామరీ॥ 49

మ॥ విధవామండలికిన్ వివాహములుగావింపన్ వలెన్ యౌవనో
న్మథితస్త్రీతతికే యొనర్పఁగవలెన్ గల్యాణముల్ జందెము
ల్త్రిధరన్ వేయువలెన్ భుజింపవలె జాతిన్ నీతినిన్ వీడి యి
వ్విధి బోధించెదు జాల్ములిత్తఱిఘనుల్ వేయేలపో భ్రామరీ!॥50

మ॥ మతధర్మంబులనిల్లు పోవిడిచిరంబా! మంచిదే యింతతోఁ
గుతుకంబందరె లేదు భాషలపయిన్ గూడావిజృంభించి వె
ఱ్ఱితలంపుల్ గొనితీర్పు సేయుదురు పేర్మిన్ మార్పు సేయింపఁగా
నతిహాస్యంబగుదాసినారసినసుంతాలింపుమా! భ్రామరీ!॥ 51

శా॥ శుద్ధంబైతగుభాషగూడదఁటయెచ్చోనైనఁగావ్యంబసం
బద్ధంబౌనల గ్రామ్యభాషనులిఖింపన్ జెల్లునం టెందు సం
విద్ధీరుల్ ముదమంచుపద్యముల భావింపంగరాదంట యీ
బుద్ధుల్ వీరికిఁబుట్టజేయుటది పాల్పో తెల్పుమా భ్రామరీ!॥ 52

మ॥ వితతాలంకృతులుండఁగూడదఁట భావింపన్ ధ్వనుల్ శ్లేష
లున్
వితయానంటవిచిత్రకల్పనలు దెల్పన్ గూర్పలేవంట సం

స్కృతగంభీరసమాసమందుననంగీకారమేయంట యే
కృతిశృంగారము వ్రాయఁగూడదఁట బాగే తల్లిరో! భ్రామ॥రీ!

శా॥ శృంగారంబును జెప్పుపొత్తములె యశ్రేయంబిడన్ జాలినన్
శృంగారాస్పదలైన స్త్రీలు మఱియక్షేమంబు సంధింతు రిం
కం గాంతాతతి పుట్టఁగూడదటు లేన్ గల్యాణమా సృష్టి కెం
చంగా వీరికి యీ వాపోవాలవిశుష్కంబా బరో! భ్రామరీ!॥ 54

శా॥ నేఁగర్మిష్ఠుఁడఁగాని నేయుఁగలనే నిత్యంబు సంధ్యావిధిన్
నేఁగా శ్రీశ్వరలాలసుండనయినన్ నేర్పొప్పఁదన్నామమేన్
లోఁగూర్మిన్ జపియింపఁజాలుదునె నేనున్ దాత నేఁగాని యె
ష్టేఁగా నేనియొసంగ నేరికను వార్పెక్కండ్రిలన్ భ్రామరీ!॥ 55

శా॥ తానప్డేనియు నీపదాబ్జములనుద్యద్భక్తిఁ బూజింపఁగాఁ
బూనన్ జాలఁడుగాని యొండొకఁడు నిన్ బూజించు చోఁ గాంచియు
న్వానిన్ సాకెదియేనిఁ జేకొనపరీభావంబుమైదూఱు శ
ర్వాణీ! యీదురితంబుఁ బోనడఁచు కర్మంబున్నదే భ్రామరీ! ॥ 56

మ॥ ధనముల్ గోరియు నేని భోగములనొందన్ గోరియేనిన్ సతీ
తనుజాతాదులఁ గోరియేనియు నితాంతశ్రేయముల్ గోరియేన్
జనరక్తిన్ గొనఁ గోరియేనియును నిచ్చల్ నీపదాంభోజపూ
జనముల్ సల్పెడువాఁడు దోషములఁ గాంచన్ జాలఁడో భ్రామరీ!॥

శా॥ లంచంబుల్ గొని తప్పుసాక్ష్యముల లీలన్ జెప్పువారల్ గ్రమం
బంచున్ బల్కుచుఁ దప్పులెక్కలదురూహన్ వ్రాసి మెప్పించు
వార్

గొంచెం జేసియుఁ గొంచకుగ్రమతులై ఖూనీలనున్ సల్పువా
రెంచన్ రానియటుల్ ధరాతలమునం దేపొందిరో భ్రామరీ॥! 58

శా ॥చాడీల్ జెప్పెడువారలన్యులపయిన్ సత్యేతరాలాపముల్
బాడన్ బూనెడువారలున్ బసులసంపత్తిన్ గనన్ లేనివా
ర్వాడిన్ బోవిడి పేఁయతంత్రముల ద్రవ్యంబర్థిఁ గొన్వారు పో
రాడన్ రంధ్రముఁ గాంచవారలురు వైరంబాధరన్ భ్రామరీ! ॥59

మ॥ కళలన్ నేర్వక సత్కవిత్వమునకై కాంక్షించువారల్ వివే
కలవంబున్ గనకే విమర్శనవలకై కష్టించు వారెట్టిప్ర
జ్ఞలు లేకున్నను గీర్తినిన్ ధనమపేక్షన్ గూర్పయత్నించువా
రలు పెక్కండ్రుగదమ్మ యిత్తఱిఁ బురారాతిప్రియా! భ్రామరీ!॥60

శా॥ వేదాంతాధ్యయనంబు నీయెడలఁ దెల్విన్ గాంచి సేవింపనో
భేదంబెంచక సాక్షియొక్కఁడనున విజ్ఞానమున్ గాంచనో
స్వాదూక్తుల్ వెలయంగ శిష్యులకుఁ దత్వంబున్ బ్రబోధింపనో
కాదంబా! కనుకుక్షిపూర్తికొఱకై గ్రాలెన్ భువిన్ భ్రామరీ 61

శా॥ నేనే బ్రహ్మము నేను బ్రహ్మమనుచున్ నే బ్రహ్మమున్ గంటినా
లోనంచున్ వివరంబుగాఁ బగలు రేలున్ దొంగ వేదాంతమున్
నానాసీములఁ జెప్పుకుండ్రు బుధుల్ నారీతనూజాదిర
క్షానిష్ఠన్ బడుపాట్లు చూచి మదిఁ జోద్యంబందవా భ్రామరీ!॥ 62

మ॥ తినువారెవ్వరు లేకయుండినను నెంతే తృష్ణ ద్రవ్యంబుపై
తన కాలేనిఁ గదల్ప లేఁడు వరకాంతాసక్తిపై పెచ్చుకు
తీనిఁ బూరించుటకన్న మేయసదుగాంక్షించున్ సుసంతానమున్
జననీయాత్రితయానురాగఁ గతు లెంచన్ జిత్రమా భ్రామరీ!॥ 63

శా॥ వేదోక్తింత యధర్మభీతి మొదలే లేదీశ్వరాస్తిక్యమున్
లేదెందేనియుఁ బాపభీతియెపుడున్ లేద ప్రతిష్ఠాభయం
బేదేన్ మాటనిజంబు లేదు ధనమే హేయక్రియన్ బన్ని యే
నాదా చేయఁదలంత్రు పెక్కురిల బ్రహ్మాణీప్రియా! భ్రామరీ!॥ 64

శా॥ భీమంబైతనరారు వైతరణి గుంభీపాకమున్ మున్నుగా
నేమేమో నరకంబులున్నవనియున్ హీనాత్ములన్ బట్టిని
స్సీమా పాతులఁ జేసి యందెసతమున్ శిక్షింతురంచున్ గుల
స్వాముల్ సెప్పెడుమాటగల్లయగు నేసత్యాకృతీ! భ్రామరీ!॥ 65

శా॥ దేహంబే పరమాత్మ దేహజనితాధివ్యాధిజాలంబు లే
యూహింపన్ భవముల్ దదీయసుఖమే యుత్కృష్టమా
శ్రేయమా
దేహధ్వంసమె రూఢిమోక్షమని దుర్ధీయుక్తిమై కొందరీ
యూహన్ గాంతురు పుణ్యాపాపముల వారెంచర్గదా భ్రామరీ!॥ 66

శా॥ మేడల్ గన్గొని విశ్వకర్మగలఁడన్మేర్ధన్ గన లేదా పే
రోడన్ గన్గొని శిల్పియొండుగలఁడన్ యోజన్ గనన్ లేదో యు
మ్మాడన్ గన్గొని యంత్రసశ్చయము నాత్మన్ జెందరో యట్లునీ
జాడన్ లోకముఁగాంచి యేలెఱుఁగరీజాల్మల్ నినున్ భ్రామరీ॥

మ॥ సెలయేరుల్ గురువిందవల్లరులు వాసిన్ బొల్చు వేణూత్కరం
బులు నానావిధభూజముల్ మణిమయంపుంగోనలున్ ధాతువుల్
పులులున్ డేగలు ఘోరసర్పములు దుప్పుల్ సెమ్ములున్
జెంచులున్
గలయీలాటినగంబులెవ్వరిపనుల్ గానెంతురో భ్రామరీ॥ 68

మ॥ ఫలవృక్షంబులుఁ బుష్పిణీలతలునుఁ బుష్పద్రుమంబుల్ గజం
బులునుఁ గంధమృగంబులుఁ విహగవిస్ఫూర్జద్ధ్వనుల్ జంటితే
నెలు సిద్ధాశ్రమముల్ పసుల్ గోలఁకులుఁ దీపించునీపాటియు
ల్లలదారణ్యకభాగ లెవ్వరిపనుల్ గానెంతురో భ్రామరీ॥ 69

శా॥ నానావర్ణవితానశోభితముఁగా నాళీకముల్ మంజుల
స్వానక్రౌంచరథాంగకీరకలహంసశ్రేణులుఁ భృంగసం
తానంబుల్ మధురాంబువుల్ వివిధవర్ణస్ఫీతమీనంబులుఁ
లోనుంగాఁగలవొప్పుదివ్యసరసుల్ యోజింపవా భ్రామరీ॥ 70

శా॥ ఆకాశాదిసమస్తభూతములనే యారాధ్యనిర్మించెనో
వీకన్ స్త్రీపురుషప్రపంచమును దెల్వొఁ గూర్చెనో జాణయ
స్తోకప్రజ్ఞను వేదముల్ ప్రజలకుఁ జూపించె నేధీరయా
శ్రీకల్యాణగుణాఢ్యవీవసుమనశ్చింతామణీ! భ్రామరీ॥ 71

శా॥ శుక్తిన్ రౌప్యమసీవ స్తంభము పయిన్ జోరాత్మద్రాటన్ ఫణి
వ్యక్తుల్ దీరగు నెండమావులయెడన్ పాథోభ్రమంబున్ నట
ప్రోక్తంబందునఁ దత్త్వచింతనము విస్ఫూర్జద్భవన్మూర్తి న
వ్యక్తుల్ సేయు జగత్ప్రకల్పనము దివ్యచ్ఛాతురీ! భ్రామరీ॥

మ॥ నయనాదీంద్రియదుర్లభాంబరమునన్ నైల్యాదిధర్మంబులన్
బ్రియమొప్పన్ వచియించు బాలురబలెన్ విజ్ఞానహీనాత్ములిం
ద్రియదుర్బోధమవై ననీయెడల నీదేహాదివిశ్వంబుల
వ్యయ! యారోపముచేసి మోహమును బాయన్ జాలమో
భ్రామరీ॥ 73

శా॥ చంచద్రక్తజపాసుమప్రకరవజ్రస్ఫారలింగంబుపై
నంచచ్ఛోణమరీచులింపెసఁగఁగా నాలింగముఁ లోహితం

బంచూహించెడునట్లు నీయెడలనధ్యస్త ప్రపంచాత్మతన్
జాంచల్యాదిమదేహధర్మములనెంచన్ జిత్రమా భ్రామరీ!॥ 74

శా॥ నాదేహంబిది నాధనంబిది యదే నాగేహ మాతండుదా
యాదుండీతఁడునాసుతుం డిదియునాయర్ధాంగి యారామ నే
వాదప్రజ్ఞుఁడఁబాండితీఘనుఁడ యన్బద్ధాయతాహంకృతిన్
వాదుల్ సేయుదురంబమాదృశజనుల్ నాచాటులై భ్రామరీ!॥ 75

శా॥ ఆకాశంబుఘటాదిమస్ఫుటజగద్వ్యాప్తిన్ విరాజిల్లుచున్
లోకంబంతయుభంగమొందినను దానున్ భంగమున్ గాంచకే
యేకాకారముతోడశోభిలునొ నీవీవిశ్వమందల్లె య
స్తోకప్రజ్ఞవసింతువో యమృతమాధుర్యాలయా! భ్రామరీ!॥ 76

మ॥ ఘటపూర్వస్థితియందునింకఘటభంగంబందునన్ మృత్తికా
పటలంబేగనుపట్టుఁగాన వివరింపన్ మిధ్యయా నఘుటం
బటులేయీజగదాదిహీనులమహాత్మా! నీవెయుంటన్ జగం
బెటుసత్యంబగు మిధ్యగాక నిజమీవేదల్లిరో భ్రామరీ!॥ 77

మలవన్ జిత్రముసేయఁగాఁగడఁగుసువ్యక్తైంద్రజాలుండు మో
హావిధంబుల్ గనుపింపఁజేయుగతినీవల్లేకదా యింద్రియా
ర్ధవివేకంబు దదీయశూన్యతయు నర్ధప్రజ్ఞయున్ గూర్చి తె
ల్వివిమోహాత్మకనిద్రస్వప్నమునునోలిన్ గూర్తువో భ్రామరీ!

మ॥ ధరణిన్ భిన్ననిమిత్తకారణమతుల్ దధ్యంబుగాసీదు చా
తురినెక్కించుకఁగాంచలేక యిక నేదోభంగిభావింతు రెం
దురహిన్ లూతదనంతగోళముకదున్ బుట్టించుమాయించున
బ్బురమేమమ్మరో! నీవటుల్ సలుపఁజిన్ముద్రాత్మికా! భ్రామరీ!॥ 79

మ॥ ఒకమార్తాండుఁడు లోకమందుఁ గలకుంభోదోత్కరం
బందునం
దకలంకాంచిత కూపనీరములయందంచన్నదీవారియం
దొకఁడొక్కండుగఁ గానుపట్టునటు లేయుక్తానుభూతిన్ జగ
త్సకలంబందున నీవ గన్పడెదు శ్రీచక్రేశ్వరీ! భ్రామరీ!॥ 80

మ॥ అపరిచ్ఛేద్యమచింత్యమెంచు భవదీయస్ఫారరూపంబువి
శ్వపరిత్రాణకృతావధాన! వినుమూర్తద్రవ్యమూర్తంబవై
విపులద్రవ్యమహీయమూర్తి వయి సంవిత్ప్రకాశభావ్యంబవై
బపలాత్మప్రతిభాతిదుర్లభమవై జానొందెదే భ్రామరీ!॥ 81

శా॥ ఎందున్ వాక్కులుశక్తి లేక మరలెందెంతేనిఁ జిత్తంబదే
చందంబున్ దలపోయలేక తొలఁగున్ సత్యంబుగా నమ్మహా
నందాకారిణివై వివేకులను జెందన్ జేతువద్దాసియా
నందాభిన్న! మహోల్లసత్త్రిపుటిశూన్యా! చిన్మయీ! భ్రామరీ॥ 82

శా॥ నీవేమీఁజి కృతాకృతంబులకునున్ నీవే లసద్విద్యకున్
నీవే తీరిప్రియాప్రియంబులకునున్ నీవే లసద్వేత్తకున్
నీవేయొప్పుచు భూతభవ్యములకున్ వేత్తౌచు వేద్యాత్మకున్
నీవే ధర్మమధర్మమున్ విడిచి దీప్తిన్ మించెదే భ్రామరీ!॥ 83

శా॥ భానుం డెందునదీప్తిఁ గాంచఁడు సుధాభానుండునున్ దారలె
చ్చోనైజద్యుతిఁ జెంద వెందుఁ జపలల్ శోభిల్ల వెందున్ బృహ
ద్భానుండున్ మెఱయందు యత్ప్రభను వీర్భాసింతువో యట్టిసు
శ్రీనిత్యద్యుతిమీఱుభాస్వరవుసచ్చిద్రూపిణీ భ్రామరీ!॥ 84

శా॥ మాయాఖ్యన్ దనరారుదీవు భవుఁడున్ మాయాప్రథన్
గాంచునిన్

స్వీయాత్మఁ గొనుటన్ దదంగములవ్యాప్తిన్ జెందిరాజిల్లుఁగా
దేయీవిశ్వముసర్వమారయఁగ నందీభూతచిత్తుల్ మ తె
ట్లోయీహింతురువారికల్పనలవేలో యమ్మరో! భ్రామరీ!॥ 85

శా॥ నీటన్ శైత్యముభంగిదీపకళికన్ దేజంబుభాతిన్ లస
త్పాటీరద్రవపౌష్పసారములభాస్వద్గంధ మట్లగ్గిలో
గాటంబైతగునుష్ణముంబలె పయఃకాండంబునం దాజ్యమ
ట్లాటోపంబుగనుందువమ్మ శివకాయంబందునన్ భ్రామరీ!॥ 86

శా॥ సత్తామాత్రముగా వెలుంగుశివుఁడిచ్ఛన్ లోకచిత్రంబు స్వా
యత్తాంచన్మహిమాఢ్యశక్తివగునీవన్భిత్తి ప్రాపెన్ గదా
తత్తత్వంబెఱుఁగంగ లేక నిను జిత్తంబందు భావింపరో
మత్తాహంకృతిభంజనోద్యమమహామాయాత్మికా! భ్రామరీ!॥ 87

శా॥ గంగాద్యుత్తమతీర్థమర్ణవముఁ జక్కన్ జేరియందైక్యమా
జంగాంచున్ భువికూపనీరమినుకున్ స్థానంబునం దేయటుల్
పొంగొప్పన్ నినుఁగొల్చుపుణ్యుఁడు భవత్పూతాంఘ్రులం
దైక్యమొం
దుంగానీజడుఁడొందఁడెప్డు బుధసందోహావనీ! భ్రామరీ!॥ 88

శా॥ జీవుండీవును సత్యవస్తువులె యజ్జీవుండు నీవౌటయున్
భావింపంగధ్రువంబుగీటమళిసంపర్కంబునన్ భృంగమై
యీవిశ్వంబున నొప్పుచుండు నహా యట్లేజీవుఁడీవౌతః
ప్రావీణ్యంబునసర్వలోకనుత త్రైరాజ్యేశ్వరీ! భ్రామరీ!॥ 89

మ॥ దహరోపాస్తియొనర్చుధీరులుమనోదార్ఢ్యంబునన్ నిన్నుస్వీ
యహృదంభోరుహగర్భనాళదహరా భ్రాంతస్థఁగానమ్మ ని

స్పృహాబుద్ధిఁ భజనంబొనర్చి పునరావృత్తిఁ గనఁ బోరు శ్రీ
మహితస్ఫూర్జితదివ్యమూర్తికరుణాంభశ్శాలినీ! భ్రామరీ!॥ 90

మ॥ వరపీఠంబు భవత్స్వరూపమని దివ్యల్లింగ మప్పారమే
శ్వరమంచీయుభయార్చనాపరతనిచ్చల్ వక్షమందాయత
స్ఫురితస్ఫాటికశైవలింగమును దీప్తుల్ మీఱంగాఁ దాల్చిబం
ధురనిష్ఠఁ గొనసపూజ సేయుదురు ధన్యుల్ చిన్మయీ! భ్రామరీ!

శా॥ భక్తుల్ నీచరణైక్యమున్ బడయుటే భవ్యంబటంచుం దృ
ఢ్భక్తిం బాలసులోకరైక్యమదియొప్పున్ లేదుజీవాత్మకం
ముక్తుల్ బల్కుచునుండువారఖిలలోకోత్పాతమందాత్మలే
యుక్తిఁ నిల్చెదవంచుఁ జెప్పుదురొ విన్మోయమ్మరో! భ్రామరీ॥ 92

శా॥ మందారద్రుమవల్లరిఁ విడిచి తుమ్మఁ జేరి కాంక్షించున
ట్లుం దృష్ణాలసులై సుధఁ విడిచి కాలుష్యావిలోదంబుఁ ద్రా
వం దాత్పర్యముఁ జెందినట్లు భవతాపంబెల్లఁ బోనార్పఁగా
మందుల్ నిన్ విడి క్షుద్రదేవతలసంభావింతురో! భ్రామరీ॥ 93

మ॥ ఘనవంశంబునఁ బుట్టినన్ ఘనులతో గాటంపుసాంగత్యమున్
జననంబాదిగఁ జేసినన్ ఘనకలల్ సాధించినన్ భూరియా
ధనముం గూడఁగఁ బెట్టినన్ ప్రబలసంతాపంబులన్ బాయఁడో
జననీ నీదయ లేనివాఁడిదియె సత్యంబంబరో! భ్రామరీ॥ 94

మ॥ సకలామ్నాయము లభ్యసించినను నశ్వాలంబముఖ్యక్రతు
ప్రకరంబుల్ బొనరించినన్ నియతతాపక్లేశమున్ జెందినన్
ప్రకటార్థప్రతిపన్నదానముల దివ్యచ్ఛక్తిమై జేసినన్
రకమాభక్తి యొకిందు లేనియెడ నిన్ రంజింపఁడో! భ్రామరీ॥ 95

శా॥ జాతిన్ సత్కులలన్ ధనంబున లసత్సౌందర్యధుర్యాకృతిన్
జాతుర్యంబున దేహదార్ఢ్యమునఁ బ్రజ్ఞన్ హీనుఁడైనన్ భవ
త్పాతాంఘ్రిస్ఫుటభక్తిశోభితమనఃఫుల్లాబ్జుఁడుద్భూతనా
నాతాపంబులఁ బాసి యొందుసిరతానందంబునున్ భ్రామరీ॥ 96

శా॥ మల్లెల్ మొల్లలుజాతిపుష్పములు చేమంతుల్ గులాబీవిరుల్
కొల్లల్ సంపఁగిపూవులున్ బొగడలున్ గోరంటలున్ బొన్నలున్
మొల్లంబౌదవనంబుమర్వమునుదమ్ముల్ గల్వలున్ బిల్వమున్
దల్లీ నీకిడి పూజసేయువతఁడే ధన్యుండిలన్ భ్రామరీ॥ 97

శా॥ ఏనాఁడోపనులన్నితీర్చికొని సన్నేకాగ్రచిత్తంబునన్
నానాప్రేమమయోపచారములనానందంబునన్ గొల్వఁగాఁ
దానెంచందగునే శరీరమిదియాలోధ్వంసమున్ జెందుచో
నానేర్పేమగునో వచింపుమ యపర్ణా! తల్లిరో! భ్రామరీ॥98

శా॥ కాలుండుగ్రతరాకృతిన్ గదసి యుక్కుంఠంబునాభీలపా
శాళిన్ గట్టెడునప్డు తన్నొకఁడుడాయన్ వచ్చి రక్షించునే
యాలున్ జుట్టలుగూఁతులున్ గొడుకులీయైశ్వర్యముప్డేమగున్
లోలుండై నినుగొల్చినన్ ఫలముగల్గుం గాదొకో భ్రామరీ॥

మ॥ వ్రణముం బాధయొసంగఁగావొలిచితీవ్రస్యందరక్తంబుఁ బా
రణముం జేయుచుమూఁగుమక్షికలనం రాణించుజుట్టాల్ హితై
షణులంచుం దలపెట్టికొల్చు నిలసంచజ్జాడ్యబుద్ధిం జనుం
డణుమాత్రంబునునీకుభక్తిఁగనడంబా! చోద్యమా భ్రామరీ॥100

మ॥ ధనమార్జించితినంచు నొక్కఁడుగడుం దర్పంబు రెట్టించు భూ
మినిసాంపఁ బట్టితినంచు నొక్కరుఁడుబల్మిం గాడాబులన్ గొట్టు నం

దనులన్ గంటినటంచు నొక్కఁడు మహానందంబుమై నిక్కఁ నీ
తనువే భంగురమంచెఱుంగరు ధరాధారంధరీ! భ్రామరీ॥ 101

మ॥ పదివేల్ జన్మములెచ్చినన్ భయపడన్ భద్రంబె యాఁగానిదు
ర్మదమాత్సర్యములన్ దొలంకు చెడుగమ్మాయా మయా
జ్ఞానమున్
బోదలన్ జేయకుమమ్మ నీదు చరణాంభోజాతపూజాతతా
త్మదయన్ గూర్పుము తల్లిరో! భణితమాద్యన్మాధురీ! భ్రామరీ॥

మ॥ అలగాంగేయునిపై గణేశుపయి దక్షారాతిపై లక్ష్మిపై
జలజాతాక్షునిపై సరస్వతిపయిన్ స్వర్గేశుపై దివ్యమం
డలిపై భార్గవుపై సుదర్శనుపయిన్ దళ్కొత్తు నీసత్కృపన్
దొలకన్ జేయుము తల్లి యీజనునిపై దుఃఖాపహా! భ్రామరీ॥ 103

శా॥ కాళీదాసునియందు దండియెడ శ్రీకంఠాఖ్యునందున్ బుధే
శాళీభూషణమైన శంకరుని యందంచల్లవంగీసతీ
కేళీలోలునియం దసత్కవిఘటాకేసర్యభిఖ్యాతులం
దోలిన్ జల్లిన నీకృపన్ బలుపుమిఁచ్చో నాయెడన్ భ్రామరీ॥ 104

మ॥ కనకాహార్యవరేణ్యశృంగమున శ్రీగ్రామంబునన్ సుప్రభా
జనిచింతామణిగేహమధ్యమునఁ బంచబ్రహ్మపీఠంబునన్
గనదర్కాయుతకాంతిపుంజమయమై గన్పట్టు నీవిగ్రహం
బును యోజింతు మనంబునందు విలసద్భోగావహా! భ్రామరీ॥

శా॥ బంగారంపుములన్ జెలంగు నలభాస్వద్భృంగ గంగన్ గడున్
సింగారంబుగఁ జూచి సౌరభములన్ జెన్నొందు పద్మాటవిన్
బొంగారన్ గొలువున్న నీకలిమి నెప్డో స్వప్నమందీక్షనే
యంగల్గింపుము భాగ్యమంబ! యఖిలాబ్జాండేశ్వరీ! భ్రామరీ॥ 106

శా॥ శ్రీమద్బాలశశాంకశేఖరముతోసింహేంద్రయానంబుతో
హేమాబ్జాతలసత్కరాబ్జములతో హైరణ్యవస్త్రంబుతో
నామాధ్వీకరఘురాతిపాతవచనాహ్లాదైకవక్త్రంబుతో
ప్రేమన్ నాహృదయంబునందునిలుమా!ప్రీతామరీ!భ్రామరీ !॥

మ॥ జగదీశానునితో గణేశ్వరునితో స్కందాది వారంబుతో
నగభిన్ముఖ్యసురోత్తమోత్తమసతీనానాచమత్కారభా
వగతధ్యానమయ ప్రబంధములతో భద్రంబుగా నాసుచి
త్తగతాంభోరుహమందుఁ గొల్వీవుమాతల్లీ ! యుమా
భ్రామరీ॥ 108

శా॥ దుర్గాయంచుగిరీంద్రజాయనుచు నిర్ఘాతాఘయంచున్ లస
ద్గర్గాద్యర్షిమనోజ్ఞగేహయనుచున్ గంజాతముఖ్యాంగనా
వర్గార్చారుచిరాంఘ్రియంచు భువనవ్రాతోదరీయంచునున్
భర్గాత్మప్రమదావహాయనుచు సంభావింతున్ భ్రామరీ॥109

మ॥ మదికిన్ దోఁచినకల్పనాగతులనంబా పద్యముక్తావళిన్
మృదురీతిన్ విరచించినీకిడితిఁ బేర్మిన్ దీనిరంజింపుమిం
పుదలిర్పన్ జిరకాలమాశ్రితగతా పూర్ణాంచితానుగ్రహా
స్పదభంగుల్ వురడింపసత్యచరిత్రప్రాకామ్యమాహేశ్వరీ!॥ 110

ఇది, శ్రీభ్రామరీమల్లికార్జునార్పణమస్తు

ముదిగొండ, నాగవీరయ్యశాస్త్రి.

శకన్దుబజారు,

శికింద్రాబాదు దక్కన్.

శా॥ కంటిన్ శ్రీగిరిమల్లికార్జును లసత్కారుణ్యపుణ్యార్జనున్
ఘంటాకర్ణముఖోత్తమప్రమథచక్రస్ఫారసేవాప్రియున్
ఘంటానాదపరీతగోపురవరున్ గాంతారకాంతామనో
లుంటాకోద్యమ భ్రామరీహృదయలోలున్ భక్తకల్పద్రుమున్।

శా॥ శ్రీశైలంబుననున్న దేవుఁడు మహాశ్రీమంతుఁడా మేఁటిజ
న్మాశాపాశము లెల్లఁ దీర్చు వరవిఖ్యాతిన్ విరాజిల్లువాఁ
డా శైలాత్మజ భ్రామరీశ్వరి దయేహాన్ గాఁచునంచెంతో యా
వేశంబొప్పఁగ వచ్చినాఁడ గరుణన్ వీక్షింపు మల్లేశ్వరా॥ 2

మ॥ అలవిష్ణుండును నాదిశక్తియును దామత్యంతమున్ శ్రీసతీ
లలితాచక్రనివాసులౌటఁగడు శ్రీలన్ గల్గువారంచు నీ
విల శ్రీశైలవిభుత్వసంపదల నెంతేఁ బేర్మిమైఁ బూని శ్రీ
ఫలపూజావిభవంబులన్ దనుతువప్పా బాగు మల్లేశ్వరా॥ 3

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

మద్విరచితగ్రంథములు

1. సుభద్రాకల్యాణ నాటకము. (అద్భుతమైన క్రొత్త ప్లాటు). ఇది చదువరులకుఁ జదివినకొల్లఁది మనస్సును రంజింపఁజేయును. ఎన్ని మారులు చదివినను వెంటనే మరల జదువఁ బూనఁ జేయును. కథాచమత్కారము, ఔచితి, శైలీలాలిత్యము, యుక్తిప్రయుక్తులు లోకోక్తులు, మిక్కిలియానందకరములు.

పోస్టేజికాక దీనివెల 0-12-0

2. పరిషదభిప్రాయపరామర్శని. ఇది యొక చిన్ని విమర్శనగ్రంథము. ఇందు సుభద్రాకల్యాణనాటకముపై శ్రీమదాంధ్రసాహిత్యపరిషత్తువారిచ్చిన యభిప్రాయము సోదాహరణంబుగా విమర్శించి ఖండింపఁబడినది.

దీనివెల- 0-2-0

—* అచ్చులోనున్న గ్రంథములు *—

1. అష్టావధానమంజరి. ఇం దష్టావధానములును కడపట శ్రీరామేశ్వరాదితీర్థయాత్రాచరిత్రమును పాఠకుల కానందము గల్గించును.

2. రాక్షసకావ్యము. కాళిదాసకృతికి తర్జుమా.

3. మరకతలత. నవలారాజము. సర్వాంగమధురము.

10346